క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం మర్యాల గ్రామంలో రూ.13.50లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవనానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్‌గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి కుమార్ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

భువనగిరి : బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్ర మాణాలు పాటించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడపర్తి గ్రామంలో చేపట్టిన బీటీరోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాండు, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య ఉపసర్పంచ్ గంగ రాజు, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్, కళాకారులు రామంజనేయులు, మధు పాల్గొన్నారు.

ప్రజలు ఆర్టీసీని ఆదరించాలి

చౌటుప్పల్ : ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ అన్నారు. పట్టణ కేంద్రంలోని బస్‌స్టేషన్‌లో చేపట్టిన మరమ్మతులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్‌స్టేషన్‌లో త్వరలో మంచినీటి వసతి కల్పిస్తామన్నారు. అదే విధంగా బేబి ఫీడింగ్ సెంటర్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ రసూల్, సిబ్బంది యాదయ్య, శ్రీనివాస్, శంకర్, శ్రీను ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ అటవీలోని శ్రీ స్వయంభూ శంబులింగేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. మొత్తం ఆదాయం రూ. 1,26,970వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ డివిజన్ పరిశీలకురాలు వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు శ్రీను, జగన్, దేవాలయ అర్చకులు శరత్ చంద్ర, సిబ్బంది రాజు, సత్తిరెడ్డి, భారతమ్మ యాదగిరి, నర్సింహా, మారయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

ఆలేరురూరల్ : హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చౌడ బోయిన కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంజనేయులు, ఐలయ్య, రాజారెడ్డి, శ్రీనివాస్‌లు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

తుర్కపల్లి : ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఆయిల్ పామ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక కోరారు. మంగళవారం మండలంలోని వాసాలమర్రిలోని రైతువేదికలో ఆయిల్ పామ్ పంటలపై రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఏఈఓ ఉమారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అందజేశారు. అదేవిధంగా ఏడుగురికి అంత్యోదయ అన్నయోజన కార్డులను పంపిణీ చేశారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, తహసీల్దార్ వీరాభాయి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కంటె రాములు, రవీందర్‌రెడ్డి, మాధవిశ్రీశైలంగౌడ్, సుధాకర్‌రెడ్డి, బాలనర్సింహ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

భువనగిరి : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్-143 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా జూకంటి అనిల్, దుడక రామకృష్ణలను నియమిస్తూ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే యూనియన్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా భాస్కర్, క్లైం సంపత్‌కుమార్‌గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నియమాకానికి సహకరించిన ప్రెస్ అకా డమీ చైర్మన్ అల్లం నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త పంచాయతీలకు పక్కా భవనాలు

- బొమ్మలరామారం మండలంలో ఐదు భవనాలకు నిధులు మంజూరు
- ఒక్కో పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు



కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న ఫక్కీరు గూడెం పంచాయతీ కార్యాలయం



ప్రైమరీ పాఠశాల గదిలో మైలారంకింది తండా పంచాయతీ కార్యాలయం

బొమ్మలరామారం : పరిపాలన సౌలభ్యం కోసం 500 జనాభా కలిగి ఉన్న గిరిజన తండాలు, పల్లెలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. కానీ పక్కా భవనాలు లేక అరకొర సౌకర్యాలతో అద్దె గదుల్లో కాలం వెల్లదీస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. దీనిలో భాగంగానే మండలంలో ఐదు పంచాయతీ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

ఐదు పంచాయతీలకు భవనాలు..

మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలు ఉండగా పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా మరో 9 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. నూతన పంచాయతీలుగా ఏర్పడినా పంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనాలు లేవు. పక్కా భవనాలు లేకపోవడంతో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాభివృద్ధి కమిటీ వారు సమకూర్చిన భవనాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇటీవల మండలంలోని 5 కొత్త పంచాయతీ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. వీటిలో నూతనంగా ఏర్పడిన ఫక్కీరుగూడెం, మైలారం కింది తండా, మునీరాబాద్, గోవింద్‌తండా, వాలు తండా గ్రామాలకు పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో పంచాయతీ భవనానికి రూ. 20లక్షలు వెచ్చిస్తూ అధునాతన సౌకర్యాలతో నిర్మించనున్నారు. దీంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంతోషంగా ఉంది



పంచాయతీ భవనానికి నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉంది. పక్కా భవనాలు లేకపోవడంతో గ్రామ సభలు నిర్వహించడానికి స్థలం సరిపడలేక ఆరుబయట నిర్వహిస్తున్నాం. కొత్త పంచాయితీలకు నూతన భవనాలు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి హామీని నిలబెట్టారు.

–మేడబోయిన గణేష్, సర్పంచ్, ఫక్కీరు గూడెం

ఇబ్బందులు తొలగుతాయి



పక్కా భవనాలు మంజూరు చేయడం సంతోషదాయకం. పక్కా భవనం లేకపోవడంతో గతంలో క్రాస్ సంస్థకు చెందిన ఓ పాత భవనంలో పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేశాం. ఆ భవనం శిథిలావస్థకు చేరడంతో స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఓ గదిలో పంచాయతీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నాం. మరుగు దొడ్లు, ఇతర మౌలిక వసతులు లేక ఇరుకుగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ భవనం అందుబాటులోకి వస్తే ఇబ్బందులు తొలగుతాయి.

–సరియా నాయక్, సర్పంచ్, మైలారం కింది తండా

త్వరలో పనులు ప్రారంభిస్తాం

మండలంలో నూతనంగా ఏర్పాటైన 9 గ్రామ పంచాయితీలలో 5 పంచాయతీలకు భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ. 20 లక్షలు కేటాయించింది. త్వరలోనే భవన నిర్మాణాల పనులు ప్రారంభిస్తాం.

– మాలిని, ఎంపీఓ, బొమ్మలరామారం

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని యాదవులు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గొర్రెలు, మేకల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజు అన్నారు. పట్టణ కేంద్రంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాల రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించిన లబ్ధిదారులతో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెల కొనుగోళ్లకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ తమకు నచ్చిన చోట గొర్రెలను కొనుగోలు చేసుకోవచ్చన్నారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి కృష్ణ, ఏడీ.ఐలయ్య, నారాయపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్‌చంద్‌రెడ్డి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్లు చింతల దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పర్వతాలు, జి.వెంకటేశం, వెంకటేశం, బి.నర్సింహ, సూర్యనారాయణ, బాలరాజు, గాలయ్య, సత్తయ్య, ఐలయ్య, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని భీమనపల్లి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ ఆధునీకరణ పనిముట్లు, సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలపై రైతులు దృష్టిసారించి లాభాలను ఆర్జించాలని అన్నారు. అయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఆత్మ చైర్మన్ కందాడి సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు అనిల్‌కుమార్, మధుశేఖర్, ఆయిల్‌ఫెడ్ అధికారి హరీష్, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సంతోష, హర్టికల్చర్ అధికారిణి కవిత, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి నీలిమా, ఏడీఏ దేవ్‌సింగ్, ఏఓ ఏజాజ్ అలీఖాన్, రావుల శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కంటె రాములుయాదవ్, కందాడి భూపాల్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, మాధవిశ్రీశైలంగౌడ్, పాటి సుధాకర్‌రెడ్డి, బాలనర్సింహ, మార్కెట్‌కమిటీ, ఆత్మ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలి



రాజాపేట : కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న పీవీ శ్యామ్ సుందర్ రావు

రాజాపేట : బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు, అసెంబ్లీ పాలక్, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రేణికుంట, చల్లూరు గ్రామాల్లో శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలను వేర్వేరుగా నిర్వహించారు. శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, బాల్‌రెడ్డి, మాధురి, కోఆర్డినేటర్ రాజశేఖర్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాస్, సిద్దేశ్వర్, శ్రీధర్,న రాణి, కనకమ్మ, మాధవి, సిద్దులు, మల్లేశం, గణేష్, బాలు, వెంకన్న పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను దారిమళ్లిస్తున్నన్న కేసీఆర్

గుండాల : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను సీఎం కేసీఆర్ దారిమళ్లిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీరప్ప, పాపయ్య, బాలయ్య, ముత్యం సుధాకర్, సోమయ్య, మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో మంగళవారం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు రత్నపురం బలరాం, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, సిర్పంగి కృష్ణ, గణేశ్, శ్రీశైలం, జగదీశ్, ముద్దం సత్యంయాదవ్, బస్వలింగం, శ్రీలత, రాధిక, సుమతి, అర్చన, రాజు, లింగస్వామి, జ్యోతి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో బీజేపీ నాయకుడు పొట్ట నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు జంగారెడ్డి, తరుణ్‌రెడ్డి, శ్రీధర్, సత్యనారాయణ, భాస్కర్, సాయి, పరంకుశం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ

బొమ్మలరామారం : బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపేనని.. యువత బీజేపీ వైపే చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రంగా రామాగౌడ్ , మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్‌గౌడ్, కృష్ణాగౌడ్, వేముల నరేష్, బుడిద రాజు గౌడ్,గూలారి నర్సింహ, బూడిద రంజిత్ గౌడ్, బూడిద సాయిలు గౌడ్, కట్టా నరేష్ గౌడ్, కట్టా చంద్రమౌళిగౌడ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు దోనూరి వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లాపురంలోని శక్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు జక్కలి విక్రం, రాజు, శివాజీ, భిక్షపతి, శంకర్, శేఖర్,నవీన్, నర్సింహ, వెంకటేశం , సత్తయ్య, నాగరాజు, గిరి పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్నగుట్టపై అగ్నిగుండాల మహోత్సవం



పూజలు చేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



గర్భగుడిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



భక్తులతో కిటకిటలాడుతున్న మల్లన్నగుట్ట

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారు జామున అగ్నిగుండాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మిర్యాల భద్రయ్య వీరముష్టి బృందంవారిచే ఖడ్గాలు, ప్రభల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివనామస్మరణల మధ్య అగ్నిగుండాల మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అగ్నిగుండాల గుండా నడిచి తమ భక్తిని చాటుకున్నారు.

గుట్ట అభివృద్ధికి రూ. 40లక్షలు ఖర్చు చేస్తా : ఎంపీ

అగ్నిగుండాల మహోత్సవంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్నగుట్ట అభివృద్ధికి తన సొంత డబ్బులు రూ. 40లక్షలు ఖర్చు చేస్తానని అన్నారు. అనంతరం ప్రభల ఊరేగింపు, అగ్నిగుండం వద్ద పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ కొండ మల్లయ్య, నాయకులు దైద రవీందర్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గుడిపాటి లక్ష్మీనర్సింహ, బోళ్ల వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్, రవిచంద్ర, నల్ల వెంకట్‌రెడ్డి, పిట్ట వెంకట్‌రెడ్డి, మల్లేశం, రామచంద్రారెడ్డి, శేఖర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండప నిర్మాణానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ప్రధాన దేవాలయంలో ప్రత్యేక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలు నిర్వహించి ప్రభల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ ఎదుట మహా మండప నిర్మాణంతో పాటు, ఆలయం చుట్టూ సీసీప్లాట్‌ఫామ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. మంగళవారం ఆయనవెంట నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ గుత్తా నర్సింహ రెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మా సత్తయ్య, మాజీ ఎంపీపీ మందడి సునీతా రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేష్, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణకు పాటుపడాలి



వలిగొండ : తెలుగు అక్షరాల ఆకృతిలో కూర్చున్న గాయత్రి పాఠశాల విద్యార్థులు

భువనగిరిటౌన్ : మాతృభాష పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ ఎనబొయిన ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మాతృభాష పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తెలుగు భాష విశిష్టత అనే అంశంపై చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష పరిరక్షణ సమితి అధ్యక్షుడు కాచరాజు జయప్రకాశ్ రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మై ఫ్రెండ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చల్లగురుగుల రఘుబాబు, ప్రముఖ కవి ప్రభాకర్‌చారి, లక్ష్మణా చారి, పాలకుర్తి రాంమూర్తి, డాక్టర్ అక్షింతుల కృష్ణమూర్తి, బాలనర్సయ్య, మొహినోద్దీన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు , గాంధీగ్లోబల్ ఫ్యామిలీ ప్రధానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష గొప్పతనాన్ని చాటి చెప్పాలి

వలిగొండ : మాతృభాష గొప్పతనాన్ని చాటి చెప్పాలని ప్రధానోపాధ్యాయుడు జోసఫ్ అన్నారు. మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో అ, ఆ ఆకృతిలో కూర్చున్నారు. కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి, భిక్షపతి, వెంకటేశం పాల్గొన్నారు.

రామన్నపేట : మాతృభాష పరిరక్షణకు కృషి చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన మాతృభాష దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు మక్లా, శ్రీకాంత్, ఇందిర, డాక్టర్ తుల్జా భవాని, కిషన్, సరిత తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

భువనగిరి : మండలంలోని చందుపట్ల, తుక్కాపురం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం యువ టీం ఆధ్వర్యంలో పదో తరగతిద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువ టీం కన్వీనర్ సూదగాని రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, భాస్కర్, నర్సింహ, కిషోర్, రాజు, వినోద్, పాత్నక్ సన్ని, ప్రణయ్ పాల్గొన్నారు.

అయోడిన్ కలిగిన ఉప్పు ఆరోగ్యానికి మేలు

గుండాల : అయోడిన్ కలిగిన ఉప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ప్రతిఒక్కరూ అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలని గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హైమావతి సూచించారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అయోడిన్ ఉప్పుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యశ్రీనివాస్, హెచ్‌ఎం వెంకన్న ఉన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మల్లికార్జున హైస్కూల్‌లో మంగళవారం నేషనల్ అయోడిన్ కంట్రోల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయోడిన్‌తో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పిచారు. కార్యక్రమంలో వైద్యాధికారి కాటమరాజు, సత్యనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ మల్లారెడ్డి ఉన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



భువనగిరిటౌన్: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రైతు బజార్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ కార్యక్రమంలో నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ, బర్రె జహంగీర్, అవైస్‌చిస్తీ, మజహర్, సలావుద్దీన్, నర్సింహా, ఖైరంకొండ వెంకటేశం, కొల్లోరి రాజు, మహేందర్, అమనాత్, నజీర్, ఉపేందర్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో..

వరంగల్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, నాయకులు ఉపేందర్, మల్లేష్, ప్రదీప్, బాలరాజు, అందె నరేష్, మధు, తాడెం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : వరంగల్ జిల్లాలో యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమలో భార్గవ్, నవీన్, శ్రీనివాస్, నర్సింహ, రవి, శివ, శ్రీధర్, శివ, సందీప్‌చారి తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలి

భువనగిరి : డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్‌అతహర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం నిర్మించిన ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, షకీల్, సాయి నివాస్, నాయకులు వాహెద్, రాకేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలి

భువనగిరి : బస్తీ దవాఖానాల్లో ఆర్‌ఎంపీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సుశృత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హనుమంతురావు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సుశృత గ్రామీణ వైద్యుల జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్న కిష్టయ్య, లక్ష్మయ్యగౌడ్, శంకర్, సుధాకర్, నరసింహ, మురళి, విశ్వనాథం పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలు ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సావిత్రి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, ఏఎన్‌ఎం నాగమణి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని వైద్యులు విజయ్ ప్రారంభించారు. కార్యక్రమంలో యాకయ్య, కృష్ణారెడ్డి, ప్రవీణ్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలు శిబిరాన్ని మంగళవారం జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, సర్పంచ్ కోట అంజిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాక నర్సింహ, డాక్టర్లు యాదగిరి, కపిల, గోపాల్‌రావు, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నాయకుల ప్రచారం

గుండాల : హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ బలపరిచిన అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని పెద్దపడిశాల, గుండాల ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నాయకులు ప్రచారం నిర్వహించా రు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, మంద సోమరాజు, మండల శాఖ అధ్యక్షుడు జంపాల రాజు, గిరివర్ధన్, రవి, పురుగుల రాములు, గంధం శ్రీధర్, మారయ్య, దుర్గాభవానీ, పారిజాత, క్రాంతి, మహేష్, మెర్సిగ్రేస్, భాగ్యలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని లోతుకుంటకు చెందిన తోటకూర మహేశ్ ఇటీవల మృతిచెందాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, కునపురి కవిత, లింగ స్వామి, మర్రి ఐలయ్య మల్లేశం, ధనుంజయ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీబీనగర్: మండలంలోని చిన్న పలుగు తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చాలు నాయక్, వార్డు సభ్యులు రమేష్, సంతోష్, జయరాం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన సీనియర్ డ్రైవర్ మహ్మద్ జహంగీర్ కుటుంబాన్ని మంగళవారం మోత్కూరు పట్టణ న్యూ లారీ, డీసీఎం ఓనర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్లు, ట్రేడర్స్ నాయకులు పరామర్శించారు. అనంతరం రూ.75 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ, డీసీఎం, ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎండీ.మున్నీర్, ఎండీ.పక్కీరు అహ్మద్, అధ్యక్షుడు సోమ నరేందర్, ఖయ్యూం, సలామ్, జానిపాషా శ్రీనివాస్, బయ్యాని పిచ్చయ్య, సలీం, సమీర్ పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట పట్టణానికి చెందిన డ్రైవర్ నోముల ఉపేందర్ ఇటీవల మృతి చెందాడు. మండలానికి చెందిన ట్యాక్సీ డ్రైవర్లు, ఓనర్లు సమకూర్చిన రూ. 88వేలను మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ డాకోజి రమేష్‌కు ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.26,500 ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో తొర్పునూరి సాయిలు, విశ్వనాథ్ చంద్రశేఖర్, గణేష్, కృష్ణ, ప్రవీణ్, స్వామి, కాటమరాజు, రుషి, నవీన్‌కుమార్, మహేందర్, శివ, పరమేష్, శంకర్, మధు, రాఘవేంద్ర, కృష్ణ, రాజు, నరసింహ, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ గ్రామానికి చెందిన షేక్ నన్నె సాబ్ మంగళవారం ఎంపీడీఓ గీతా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తన ఇంటి ఎదుట అదే గ్రామానికి చెందిన షేక్ ఉస్సేన్ అక్రమ నిర్మాణం చేపట్టగా తన ఇంట్లోకి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని వినతిపత్రంలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆలేరురూరల్ : లారీ ఓనర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి, వంటేరు మాధవ్‌రెడ్డి, ఆలేరు ఇసుక లారీ అధ్యక్షుడు వెంకటేష్, అజయ్‌కుమార్, ప్రతా ప్‌రెడ్డి, భగవంత్ రెడ్డి, సిద్ధారెడ్డి, చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్లంబావి, ఖైతాపురం గ్రామాల సర్పంచ్‌లు గుర్రం కొండల్, గుడ్డేటి యాదయ్య అన్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో దివిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యుడు శశిధర్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ ఉన్నారు.